# GLOBAL TELUGU CHRISTIAN MINISTRIES

Founder & President



Apo. Rev. Dr. Livingston Gadde

# NEWS LETTER

Co - Founders



Dr. David Chigurupati



Rev. Dr. Joseph Paturi
Vice - President

For Private Circulation only

July - August 2017



రెవ. ప్రియనాథ్ రూఫస్
ఎక్సెక్యుటివ్ డిరెక్టర్, జీటీసీయెం




## సూపర్నేచురల్‌గా జీవిద్దామా?

"తోడేలు గొర్రెపిల్లయొద్ద వాసము చేయును; చిరుతపులి మేకపిల్లయొద్ద పండుకొనును; దూడయు కొదమ సింహమును పెంచబడిన కోడెయు కూడుకొనగా బాలుడు వాటిని తోలును. ఆవులు ఎలుగులు కూడి మేయును; వాటి పిల్లలు ఒక్కచోటనే పండుకొనును. ఎద్దు మేయునట్లు సింహము గడ్డి మేయును. పాలుకుడుచుపిల్ల నాగుపాము పుట్టయొద్ద ఆట్లాడును; మిడినాగు పుట్టమీద పాలువిడిచిన పిల్ల తన చెయ్యి చాచును." యెషయా 11:6–8.

హేమ్లెట్ నాటకంలో ప్రిన్స్ హేమ్లెట్ స్నేహితులు రోసెన్ క్రాంజ్, ఫార్టిన్ బ్రాస్ రాత్రి వేళలో కొండమీద కింగ్ హేమ్లెట్ అపారిషన్ (భూతం) చూస్తారు. కింగ్ సాల్ కూడా ఎండోర్‌లో సేమ్యూల్, అపారిషన్ చూశాడు. మమ్రేలో సింధూర వనంలో అబ్రహాము దేవదూతలకు ఆతిధ్యమిచ్చాడు. మనోహకూ, తన భార్యకూ దేవదూత కనిపించాడు. సొదొమ నుండి లోతునూ, అతని భార్యపిల్లలనూ సేఫిటీకి తీసుకువచ్చింది దేవదూతలే కదా! దీన్ని కవిత్వంలో సూపర్నేచురల్ ఎలిమెంట్ అంటారు. అసలు వాట్ ఈజ్ సూపర్నేచురల్? నేచురల్‌కు అతీతమైనది సూపర్నేచురల్. నేచురల్, అన్నేచురల్& సూపర్నేచురల్ అనే మూడు కోణాల్నీ చూడాలి. అంటే ప్రకృతి సిద్ధమైన, ప్రకృతి విరుద్ధమైన& ప్రకృతి కతీతమైన పరిస్థితులు. నేచురల్ కానిది అన్నేచురల్. అంటే కంఠస్థం చేసి అప్పజెప్పిన డైలాగ్‌కీ, సహజంగా వచ్చిన డైలాగ్‌కీ ఉన్న తేడాలాంటిది. వంట చేసుకొని ఆహారం తీసుకోవడం నేచురల్. పచ్చి మాంసం తినడం అన్నేచురల్. నేచురల్ విషయాలన్నీ సహజంగా వుంటాయ్; అన్నేచురల్ విషయాలు ఎబ్బెట్టుగా వుంటాయ్.

– అన్నేచురల్ని మన క్రిస్టియన్ భాషలో చెప్పుకోవాలంటే – పరిశుద్ధాత్మ నడిపింపు లేనివాడు పుల్ పిట్ మీద కేకలు వేసి, గెంతులు వేసి, హడావుడి చేసి పరిశుద్ధాత్మ క్రియను డూప్లికేట్ చేయడం లాంటిది. మన సొసైటీలో అన్నేచురల్ ఆరాధనలూ, ప్రసంగాలూ, కార్యక్రమాలూ జోరుగానే సాగుతున్నాయెమోననిపిస్తున్నాయి.

నేచురల్‌కు అతీతమైనది సూపర్నేచురల్. అంటే సృష్టి ధర్మాన్ని బట్టి జరగడానికి వీలులేనప్పటికీ జరిగిన కార్యాలు. యేసు ప్రభువు గానీ, తన శిష్యులు గానీ చేసిన అద్భుత కార్యాలను సూపర్నేచురల్ ఏక్ట్స్ అంటాం. ఇవి వాస్తవాలే కానీ సృష్టిధర్మానికి అతీతంగా జరిగినవి. యేసు తన శిష్యులకు దయ్యాలమీదా, రోగాలమీదా అధికారం ఇచ్చి గ్రామాల్లోకి పంపాడు. వారు యేసు నామంలో ఆజ్ఞాపిస్తే రోగాలు పోయాయి. దయ్యాలు పారిపోయాయి. అసలు మందులేకుండా రోగాలెలా పోతాయ్? దీన్నే సూపర్నేచురల్ అంటాం. యెరూషలేము దేవాలయానికున్న ద్వారాల్లో శృంగారమనే ద్వారం ఒకటి వుంది. అక్కడ బిచ్చమెత్తుకొనే కుంటివాణ్ని పేతురు, యోహానులు యేసు నామంలో ఆజ్ఞాపిస్తే ఆ వ్యక్తికి నడక వచ్చింది. అంధునికి దృష్టి, బధిరునికి వినికిడి, మూగకు పాట, కుంటికి పరుగు ప్రభువు శక్తిని బట్టి జరుగుతాయి. చనిపోయిన వారికి ప్రాణాన్నిచ్చాడు. మోషే కర్ర ఎత్తితే సముద్రం పాయలైపోయింది. ఇవన్నీ సూపర్నేచురల్ ఏక్ట్స్. కానీ నిజానికివేవీ సూపర్నేచురల్ కాదు. ఒరిజినల్ సృష్టిలో నేచురల్ గా జరిగాల్సినవే! అయితే మన వర్ల్డ్ అన్నేచురల్ వర్ల్డ్ అయిపోయింది కనుక నేచురల్ థింగ్స్ సూపర్నేచురల్‌గా అనిపిస్తోన్నాయ్. అన్నేచురల్ వర్ల్డ్‌లో నేచురల్ థింగ్స్ సూపర్నేచురల్‌గానే అనిపిస్తాయి మరి!

రోగాలు మనమీదనున్న పాపం యొక్క శాపాన్ని బట్టి సంక్రమించినవే. యేసు ప్రభువుకు ఎప్పుడైనా జ్వరం వచ్చిందా? జబ్బుచేసిందా? లేదుకదా! యేసుప్రభువుకు జ్వరం రావడమంటే అది అన్నేచురల్ అవుతుంది. ఎందుకంటే ఆయన పాపరహితుడు. "నాలో పాపమున్నదని మీలో ఎవడు స్థాపించును?" యోహాను 8:46. ఏదేనులో పాపం లేదుకనుక రోగం లేదు. ఏదేనులోనున్నపుడు ఆదాము, హవ్వలకు రోగమంటే ఏమిటో తెలియదు. పాపంచేసిన తరువాత రోగం లేకుండా బ్రతకలేదు. పాపం చేయనంతవరకూ ఆదాముకూ, పాపం చేయని యేసుక్రీస్తుకూ రోగాలు తెలీవు. అంటే ఆదిలో సృష్టి ధర్మంలో రోగం లేదు. రోగం లేకపోవడం సృష్టి ధర్మానికి నేచురల్. రోగం, బాధ, వర్రీ, టెన్షన్ అనేవి ఒరిజినల్ సృష్టికి అన్నేచురల్. అయితే మనం రోగాలతో జీవిస్తోన్నామంటే అన్నేచురల్ వర్ల్డ్‌లో జీవిస్తోన్నాం. "మానవుడయ్యాక రోగాలు రాకుండా వుంటాయా?" అంటాం. నిజానికి మానవునికి రోగం రాకపోవడమే నేచురల్. కానీ ఏదైతే నేచురలో అది అన్నేచురల్ గానూ, ఏదైతే అన్నేచురలో అది నేచురల్ గానూ పరిగణింపబడుతోంది. మరి నేచురల్


**జీటీసీయెం గల్ఫ్ రీజనల్ కాన్ఫరెన్స్, రస్-అల్-ఖైమా, యు.ఏ.ఈ.**

**21-24 ఆగష్టు 2017**

**నాలుగు దినాల విలువైన సహవాస సంపద అందరికీ ఆహ్వానం**

వివరాలకు : శ్రీ బెంజమిన్ శామ్యూల్ ఫోన్ : +91 9866083001

లైఫ్‌కి మనం ఎప్పుడొస్తాం? పునరుత్థానం చెందినపుడు మన శరీరాలు నేచురాలిటీని సంతరించుకొంటాయ్. ఎందుచేత? యేసుప్రభువు మనలోనున్న ప్రతీ పాపం తీసేసి మనల్ని కూడా పాపరహితుల్ని చేశాడు కనుక!

పాపం తీసివేయబడాలంటే పశ్చాత్తాపంతో పాపాలొప్పుకోవాలి. క్షమాపణ వేడుకోవాలి. యేసుక్రీస్తు మన పాపాలు క్షమించాడని హృదయంలో ఒక కన్విక్షన్ కలగాలి. "మన పాపములను మనమ ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును." 1 యోహాను 1:9. అప్పుడు పరిశుద్ధాత్ముడు మనలో జీవించడానికి ప్రారంభిస్తాడు. మనం కూడా రోగుల్ని బాగుచేయగలం; దయ్యాల్ని వెళ్లగొట్టగలం. అన్నేచురల్ వర్ల్డ్ లో బ్రతుకుతోన్న మనద్వారా అలాంటి సూపర్నేచురల్ క్రియలు జరుగుతాయి. ఆ పిమ్మట పునరుత్థానానికి యోగ్యులమై నేచురల్ వర్ల్డ్‌లో సూపర్నేచురల్‌గా కలకాలం జీవిస్తాం. ఎక్కడికి వెళ్లాలన్నా విమానం, రైలుబండీ అఖ్ఖర్లేదు. క్షణంలో వెళ్లిపోతామ్! శ్రీ అరబిందో మైండ్ ప్రయాణాల గూర్చి చెబుతాడు. మైండ్ డిఫరెంట్ స్టేట్స్‌లో ఉన్నప్పుడు దాని ప్రయాణం – సబ్ కాన్షస్, కాన్షస్, సుప్రా కాన్షస్, అల్ట్రా కాన్షస్ స్టేట్స్‌లో జియోగ్రాఫికల్ బౌండరీస్‌కీ, నేచురల్ ధర్మానికీ అతీతంగా ప్రయాణం చేస్తుంది. మైండ్‌ని అడ్డుకొనే శక్తి లేదు. మనకైతే శరీరాలుండి కూడా మెరుపులాగా ప్రయాణం చేయగలం. గోడలూ, గోపురాలు, తుపాన్లూ, సముద్రాలు అడ్డురావు. ఇప్పుడైతే ఇది సూపర్నేచురల్‌గానే అనిపిస్తుంది. అప్పుడు అదే నేచురల్ అయిపోతుంది.

యూదులకు భయపడి శిష్యులు మేడగదిలో ప్రార్థన చేసుకొంటుంటే ప్రభువు వచ్చినట్లు! మొదటిగా రక్షణ, పాప క్షమాపణ కన్విక్షన్ వ్యక్తులకు ప్రాప్తించినపుడు, అట్టి వ్యక్తులూ, అట్టి వ్యక్తులున్న సంఘాలూ దేవుని (సూపర్నేచురల్‌గా అనిపించే) నిత్యత్వానికి యోగ్యమౌతాయి. ఇట్టి ప్రక్రియ జరగడం వలన నీ నిత్యత్వానికి పునాది వేయబడుతుంది. మనం పోగొట్టుకొన్న నిత్యత్వానికి మనల్ని యోగ్యులను చేయాలనేకదా దేవుని సంకల్పం! ఆ నిత్యత్వంలోనే ఇప్పటి మన అవగాహనలో ఏది సూపర్నేచురలో అది నేచురల్ (సహజ) జీవన విధానమైపోతుంది. యెషయా 11:6–8 వరకు మనం చూసిన వాక్యంలో లైఫ్ సిస్టమ్ చాలా సూపర్నేచురల్‌గా అనిపిస్తోంది కాని అదే నేచురల్. అదే ఒరిజినల్. అక్కడ మనం ఉంటాం గనుక నిత్యత్వంలో లైఫ్ అంతా ఇప్పటి లైఫ్‌తో పోల్చుకున్నప్పుడు సూపర్నేచురల్‌గానే అనిపిస్తోంది. కావాలని కోరుకోవడం విజ్ఞత. –రూఫస్

## జీటీసీయెం మోటివేషన్ సెషన్ & జ్యోతి అమ్మాళ్ నగర్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ 40వ వార్షికోత్సవం





17 జూలై 2017, జ్యోతి అమ్మాళ్ నగర్, చెన్నైలో జరిగింది. తెలుగు బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ రెవ. డా. ప్రకాశ్ రాజ్ యునైటెడ్ తెలుగు మినిస్టర్స్ ఫెలోషిప్ దైవ సేవకులనేకులను ఆహ్వానించి జరిపిన కార్యక్రమానికి జీటీసీయెం స్థాపకులు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులైన రెవ. డా. లివింగ్‌స్టన్ గద్దె, రెవ. డా. జోసఫ్ పాతూరి, ఎక్సెక్యుటివ్ డిరెక్టర్ రెవ. ప్రియనాథ్ రూఫస్ ఆహ్వానింపబడ్డారు. డా. లివింగ్‌స్టన్ గద్దె జీటీసీయెం స్థాపక కారణాలు వివరించగా, ప్రియనాథ్ రూఫస్ జీటీసీయెం ఫ్యూచర్ ప్రోగ్రామ్స్ గూర్చి తెలియజేశారు. డా. జోసఫ్ పాతూరి గారి సందేశాన్ని ప్రియనాథ్ రూఫస్ తెలుగులోకి అనువదించారు. జీటీసీయెం అతిథులను సన్మానించి రెవ. డా. ప్రకాష్ రాజ్ తమ అభిమానాన్ని ప్రకటించారు. కార్యక్రమం దీవెనకరంగా జరిగింది. దేవునికి స్తోత్రాలు.

## క్రైస్తవ నాయకుడు

(గత సంచిక తరువాయి)

3. కార్పోరేట్ ప్రేయర్స్ కన్నా (గుంపు ప్రార్థనలు), పబ్లిక్ ప్రేయర్స్ కన్నా (కూటాల్లో, కూడికల్లో), వ్యక్తిగత ప్రార్థనకు పెద్ద పీట వేస్తాడు. ప్రార్థన పనికి సప్లిమెంట్ కాక, పనిని ప్రతిభావంతంగానూ, ప్రభావితమైనదిగానూ ప్రోత్సహించే సాధనమని ఎరిగినవాడు.

4. సంపూర్ణ విధేయత ఇట్టి నాయకునిలో కొట్టొచ్చినట్టుగా కనబడుతుంది. ఈలాంటి నాయకుడు కేవలం దర్శనానికి మాత్రమే కాక, సంపూర్ణంగా సమస్త విషయాల్లోనూ దేవునికి లొంగిపోతాడు (అబ్జల్యూట్ సరెండర్). "నా మట్టుకైతే బ్రదుకుట క్రీస్తే", (ఫిలిప్పీ 1:21); "మనము బ్రదికినను ప్రభువు కోసరమే బ్రతుకుచున్నాము; చనిపోయినను ప్రభువు కోసరమే చనిపోవుచున్నాము," (రోమా 14:8); "నేను క్రీస్తుతో కూడా సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు" (గలతీ 2:20). అంటే ప్రతీ దినం సిలువ వేయబడటానికి సిద్ధపడిన వాడు, దేవుని ప్లీజ్ చేయడమే జీవిత లక్ష్యంగా పనిచేసేవాడు.

5. ఈలాంటి నాయకుడు మొదటిగా క్రీస్తు, రెండవదిగా అపోస్తలులు, మూడవదిగా సంపూర్ణ విధేయత కలిగి పరిచర్య చేసిన భక్తులను మాదిరిగా చేసుకొని తన నాయకత్వాన్ని సేవక దృక్పథంతో కొనసాగిస్తాడు. పైన ఉదాహరింపబడిన మాదిరి సేవకులందరూ మత్తయి 20:28 (అలాగే మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదుగాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయ ధనముగా తన ప్రాణమునిచ్చుటకును వచ్చెనని చెప్పెను.) లో సేవక – నాయక లక్షణాన్ని పుణికిపుచ్చుకొన్నవారే గనుక ఈ నాయకుని వ్యక్తిత్వం కూడా వారికిలానే వుంటుంది.

6. ఈ వ్యక్తిలో పరిపూర్ణ యధార్థత, సిన్సియారిటీ కనిపిస్తాయి. ప్రధాన మాదిరి యేసే గనుక ఆయనలాగా బ్రతకాలనీ, ఆయనలాగా ప్రవర్తించాలనీ ఆశపడతాడు. తనకప్పగింపబడిన మందకు నిజమైన మాదిరితనం ఈ వ్యక్తిలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. లేకపోతే యధారాజా – తథా ప్రజగా పరిస్థితి మారిపోతుంది. మత్తయి 5:20 లో లాగా ఈలాంటి నాయకులు ప్రలోభాలకూ, పరిస్థితులప్రభావాలకూ లోనుకారు. ఈలాంటి నాయకుడినే యేసుప్రభువు లాంటి నిజమైన గొఱ్ఱెలకాపరి అని పిలువవచ్చు. జీతగాడు జీతగాడే కనుక (యోహాను 10:12,13) లోకానుసారమైన అవకాశం రాగానే జంపింగ్ చేస్తాడు.

7. వచ్చిన అవకాశం దేవుని వద్దనుండి వచ్చిందో, (దేవుడేర్పరచిన పనిని చెడగొట్టడానికి) సాతాను నుండి వచ్చిందో గ్రహించగలిగిన 'ఆత్మలవివేచన వరం' (1కొరింథీ 12:10) కలిగివుంటాడు. ఈ వరాన్ని కాంక్షించే నాయకులు బహు అరుదుగా వుంటున్నారని మనం చింతించాలి. ఈ వరాన్ని మృగ్యం చేసినపుడు దుష్టులైన నాయకులతో కలిసి పనిచేయాల్సి వస్తుంది. ఇది దేవుని కార్యాన్ని ఏమాత్రం సఫలపరచదనేది నిర్వివాదాంశమైన సత్యం. (మత్తయి 7:21). ఈ దినాల్లో తప్పుడు విధానాల్లో దేవుని పనిచేసేవారికి ఆత్మీయ ఆహ్వానం 'ఆత్మలవివేచన వరం' లేనందువలననే జరుగుతుందని గ్రహించాలి.

(సశేషం) – రెవ. ప్రియనాథ్ రూఫస్



ప్రపంచ తెలుగు క్రైస్తవ సేవకులకూ, నాయకులకూ, విశ్వాసులకూ, స్త్రీ, పురుషులకూ, యౌవనస్థులకూ

## జీ టీ సీ ఎమ్ వారి 2017 వ సంవత్సర మెగా కానుక

# ప్రపంచ తెలుగు క్రైస్తవ శిఖరాగ్ర సమావేశము
# సిడ్నీ 2017 (ఆస్ట్రేలియా)

శుభవార్త

## జీ టీ సీ ఎమ్ వారు నిర్వహించే విశిష్ఠ కార్యక్రమము
ప్రతీ సంవత్సరంలానే ఈ సంవత్సర **ప్రత్యేక ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్**

**తేదీలు:**
20 - 22 , అక్టోబర్ 2017

**సిటీ టూర్:**
23 - 25, అక్టోబర్ 2017

**ప్యాకేజ్:**
హైదరాబాద్ నుండి హైదరాబాద్ వరకు
హోటల్‌లో బస, ఎయిర్ కండిషన్డ్ బస్సులో
సిటీటూర్, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ అన్నీ కలిపి

**ప్యాకేజ్ కాస్ట్:**
రూ. 94,000/-
రూ. 50,000/- కట్టి వెంటనే
మీ సీట్ బుక్ చేసుకోండి.







అంశం:

## MY UTMOST FOR HIS HIGHEST
"ఆయన అత్యున్నతతకు నా అత్యధికత"







"మీరు ప్రతి విషయములో, అనగా విశ్వాసమందును ఉపదేశమందును జ్ఞానమందును సమస్త జాగ్రత్తయందును
మీకు మా యెడలనున్న ప్రేమయందును ఏలాగు అభివృద్ధి పొందుచున్నారో
ఆలాగే మీరు ఈ కృపయందు కూడా అభివృద్ధి పొందునట్లు చూచుకొనుడి." 2 కొరింథీ 8:7







**కీనోట్ సందేశం ఇంటర్నేషనల్ స్పీకర్**

**స్వదేశీ, విదేశీ బోధకుల సందేశాలు, అనుదిన సందేశాలు, సెమినార్స్, మినిస్ట్రీప్రెజెంటేషన్స్.**







ముందుగా సంప్రదించినవారికి అవకాశం!

మూడు దినాల వాక్యాహార, ప్రార్థనా, సహవాస విందు
మీకు ఉపయుక్తమనుకొనే సెమినార్స్‌లో పాల్గొనే సదవకాశం.







ఆసక్తి గలవారు ఆగష్టు 10లోగా అడ్వాన్స్ మనీ చెల్లించాలి

రెవరెండ్ ప్రియనాథ్ రూఫస్, ఎక్సిక్యుటివ్ డిరెక్టర్
ఫోన్స్: 98489 78222, 94949 08413. ఈ మెయిల్: rufus1410@gmail.com
ఆఫీస్ మేనేజర్: శ్రీ బెంజమిన్ శామ్యూల్, 98660 83001 ఆఫీస్: 0866 2555687
ఈ మెయిల్: benjamin.gtcm@yahoo.com

# జీటీసీఎమ్ బైబిల్

## ప్రపంచ వ్యాప్త తెలుగు క్రైస్తవులకు జీటీసీఎమ్ సరిక్రొత్త కానుక:

**బహుళ ప్రయోజనకరమైన 92 పేజీల ఎక్స్ట్రా నోట్స్‌తో ప్రప్రధమంగా సిద్ధపరచబడిన బైబిల్**
**జీటీసీఎమ్ బిల్డింగ్ ప్రాజెక్ట్ నిమిత్తం తయారు చేయబడిన బైబిల్**
**జీటీసీఎమ్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు, అపో. డా. లివింగ్‌స్టన్ గద్దె గారు గుంటూరులో బహూకరించిన స్థలంలో నిర్మాణం కాబోతోన్న జీటీసీఎం భవన నిర్మాణ ప్రాజెక్ట్ కు ప్రేమతో పదిహేను వందల రూపాయల పైబడి ఆర్థికంగా సహకరించే ప్రతివారికీ కృతజ్ఞతతో ఈ బైబిల్ బహూకరించబడుతుంది.**

**జీటీసీఎమ్ బైబిల్ ప్రత్యేకతలు:**







1. క్లాసిక్ ప్లస్
2. గోల్డ్ ఎడ్జ్
3. జనరల్ డెమిసైజ్
4. రెడ్ లెటర్ ఎడిషన్
5. ఇంపోర్టెడ్ లెదర్ బౌండ్ విత్ జిప్
6. బహూకరణ పత్రము (Gift Certificate)
7. ఐఎస్‌బిఎన్ ఎం 10 తెలు 042
8. 92 పేజీల నోట్స్:
   - అ. బైబిల్ ఆవిర్భావం
   - ఆ. బైబిల్ అనువాదం
   - ఇ. పురావస్తు శాస్త్రం - బైబిల్
   - ఈ. పాత నిబంధన పరిచయం
   - ఉ. క్రొత్త నిబంధన పరిచయం
   - ఊ. పాత నిబంధనలోని సూచక క్రియలు
   - ఎ. మన ప్రభువైన యేసు క్రీస్తు సూచక క్రియలు
   - ఏ. ఉపమానముల పట్టిక
   - ఐ. బైబిల్ లో కనిపించే ప్రార్ధనలు
   - ఒ. పద పట్టిక
   - ఓ. బైబిల్ లో పేర్కొనబడిన పక్షులు
   - ఔ. బైబిల్ లో పేర్కొనబడిన జంతువులు
   - క. బైబిల్ లో పేర్కొనబడిన పండ్లు
   - కా. బైబిల్ లో పేర్కొనబడిన వాయిద్యములు
   - కి. బైబిల్ లో పేర్కొనబడిన మొక్కలు, వృక్షములు
   - కీ. బైబిల్ లో పేర్కొనబడిన వివిధ పరికరాలు
   - కు. బైబిల్ లో పేర్కొనబడిన వివిధ కీటకములు
9. మ్యాప్స్: కలర్ లో
   - అ. మూలపురుషుల ప్రపంచము
   - ఆ. నేటి మధ్య, ప్రాచ్య దేశములు
   - ఇ. రోమా పాలనలో పాలస్తీనా
   - ఈ. ఇశ్రాయేలు, యూదా రాజ్యములు
   - ఉ. స్వాభావిక పరిశుద్ధ దేశపు పటము
   - ఊ. అపోస్తలుల మొదటి సేవలు
   - ఎ. పౌలు సేవలో మొదటి ,రెండు ప్రయాణములు
   - ఏ. పౌలు సేవలో మూడవ ప్రయాణం, మరియు రోమా సముద్రయానం
   - ఐ. మొదటి, రెండు శతాబ్దాలలో క్రైస్తవ మత వ్యాప్తి
   - ఒ. సొలొమోను దేవాలయం
   - ఓ. యేసు కాలములో దేవాలయం
10. సరిక్రొత్త రెడ్ బాక్స్ లో లభిస్తుంది

మరిన్ని వివరాలకు జీటీసీఎమ్ ఆఫీసును సంప్రతించండి.

వచ్చే నెలలో మరోమారు కలసికొనే వరకు ఒకరినిమిత్తం ఒకరం ప్రార్ధించుకొందాం.
దేవుని కృప మీకు తోడైయుండి ఆశీర్వదించును గాక.
క్రీస్తులో మీ సహదాసుడు **ప్రియనాథ్ రూఫస్,** ఎక్సిక్యుటివ్ డిరెక్టర్


ఫోన్ : 094949 08413, 098489 78222 ఈ మెయిల్ : rufus1410@gmail.com
**జి.టి.సి.ఎం. అడ్రస్ :** 11-115, చాపరాల వారి వీధి, అశోక్ నగర్, విజయవాడ-520007. ఫోన్: 0866-2555687.
మేనేజర్: 098660 83001, ఆఫీస్ అసిస్టెంట్: 099087 87745. Website: www.gtcm.org